పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : పిల్లలందరూ నులిపురుగులు నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపునిచ్చారు. గురువారం అరసవిల్లి కోరాడవీధిలో నగరపాలక పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరు ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని చెప్పారు. ఈ మాత్రలు వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తన పిల్లలకు ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని విద్యార్థులకు తెలిపారు. జిల్లాలో 4 లక్షల 44 వేల,162 మంది పిల్లలు ఉన్నట్టు చెప్పారు. పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ ముందుగా మాత్రలు వేసుకొని తదుపరి విద్యార్థిని, విద్యార్థుకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మీనాక్షి, డాక్టర్ శ్రీదేవి, డిపిఎంఓ డా.లింగ రాజు, డా సాయి దివ్య, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. విమల కుమారి, జిల్లా ఆర్.బి.ఎస్.కె మేనేజర్ అప్పలనాయుడు, ఎఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అక్రమంగా పెట్టిన హత్యాయత్నం కేసులను బేషరతుగా ఉపసంహరించాలని ఉమ్మడి జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు గొండు శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పుంగనూరులో ప్రతిపక్ష నాయకులు పర్యటించే హక్కు లేదా.. అక్కడ వారు సభలు నిర్వహిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసీపీ అధికారం లోకి వచ్చాక.. ఎన్నడూ జరగనటువంటి దాడులు జరుతున్నాయని అన్నారు. పుంగనూరు ఏమన్నా నిషేధిత ప్రాంతమా అని నిలదీశారు. పుంగనూరులో పోలీసులను మోహరించి, వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి పంపిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష టీడీపీ నాయకులపై అక్రమ కేసు లు బనాయించడం, వేధించడమే లక్ష్యంగా వైసీపీ పా లన కొనసాగుతోందని విమ ర్శించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించడమే ఇం దుకు నిదర్శనమన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. చంద్రబాబు రాష్ట్రంలో మచ్చలేని నాయకుడిగా, నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనమన్నారు. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కడా అవినీతి మచ్చలేదన్నా రు. పదహైదేళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందించి, దేశంలోనే ఎందరో ప్రముఖుల మన్ననలు పొందిన గొప్ప పరిపాలనాదక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. అలాంటి నేతపై అక్రమ కేసు పెట్టడమంటే ఆకాశంపై ఉమ్మివేయడమే అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. బాబు పై రాళ్ల దాడి కేవలం వైసీపీ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో చం ద్రబాబుపై 21 అక్రమ కేసులు బనాయించినా, అన్ని కే సుల్లోనూ కడిగిన ముత్యంలా బయట పడ్డారని గుర్తు చేశారు. ఆ విషయాన్ని సీఎం జగన్ గుర్తెరగాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం టీడీపీ నాయకు లు, కార్యకర్తలను వేధించడమే లక్ష్యంగా ముందుకు సాగడం అత్యంత దుర్మార్గ మన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు దొండపాటినవీన్ రెడ్డి ఉమా మైలపల్లి నరసింహమూర్తి పొన్నాడ కిశోరె పొన్నాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవిపై పేర్ని విమర్శలు సిగ్గుచేటు

జనసేన నాయకులు హరీష్‌కుమార్

విశాలాంధ్ర - పలాస : సినీనటుడు చిరంజీవిపై పేర్ని విమర్శించడం సిగ్గుచేటుగా ఉందని జనసేన నాయకులు హరీష్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా చిరంజీవి ఉన్న సమయంలో ప్రత్యేక హెూదా గురించి పోరాడలేదని పేర్ని నాని వ్యాఖ్యానిచ్చడం గురివింద గింజ సామెతను గుర్తు చేస్తుందన్నారు. 2014 ఫిబ్రవరి 18 కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటులో రాష్ట్రంను విభజన చేస్తున్నట్లు ప్రకటిస్తే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయాలని అప్పటి కేంద్ర మంత్రి చిరంజీవి కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరారని గుర్తు చేశారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పేర్ని నాని రాష్ట్ర విభజనను వ్యతిరేకించలేదని విమర్శించలేదని అన్నారు. రాష్ట్ర విభజనకు సంతకం చేసిన పేర్ని నాని ఇప్పుడు ప్రత్యేక హెూదా గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. చిరంజీవి పదవీ కాలం పూర్తి అయిన తరువాత కేంద్రం ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రకటించిందని అన్నారు. విభజనకు సంతకం చేయకపోతే పేర్ని నాని పదవీకి ఎందుకు రాజీనామా చేయలేదని హరీష్‌కుమార్ ప్రశ్నించారు. చిరంజీవి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పారిశ్రామికరణ, ఉపాధి రంగాలపై ప్రభుత్వం దృష్టిసారించాలని సూచించగా అపార్థం చేసుకొని వైసీపీ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ఇష్టాను సారంగా మాట్లాడుతూ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైసీపీ పాలన నాలుగేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

ఐ.ఎఫ్. పి బోర్డులపై ఉపాధ్యాయులందరూ అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - పొందూరు : ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డు ఉపయోగించడంపై ఉపాధ్యాయులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పొందూరు మండల విద్యాశాఖాధికారి పట్నాన రాజారావు అన్నారు. కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఐ.ఎఫ్.పి బోర్డులపై బోధించడం ద్వారా అద్భుత ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కింతలి ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం రవికుమార్, రిసోర్స్ పర్సన్‌లు రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జలుమూరు: రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులు

విశాలాంధ్ర - జలుమూరు : మండలంలోని వెంకటాపురం, పాగోడు, లింగాలవలస రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహశీల్దార్ బి. సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. లింగాలవలస (ఎస్సి జనరల్), పాగోడు (ఒసి ఉమెన్), వెంకటాపురం (ఎస్సి ఉమెన్‌లకు రిజర్వేషన్ కేటాయించామని పేర్కొన్నారు. 14 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 16న శ్రీకాకుళం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాత పరీక్ష ఉంటుందన్నారు. 19న ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

రాజ్యాంగ హక్కులను సాధనకు పోరాటాలే శరణ్యం

విశాలాంధ్ర - పాతపట్నం : దళితులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయంగా అభి వృద్ధి చెందుటకు అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి అన్నారు. పాతపట్నం మండలం లాభర గ్రామం దళిత వాడలో గురువారం జరిగిన అంబేద్కర్ పల్లె బాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీల జీవన స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూడు, గుడ్డ, విద్య, వైద్యం, రహదారులు, త్రాగు నీరు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవని అన్నారు. నూతన విద్యా విధానం వలన మూడు, నాలుగు, ఐదు తరగతులు ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వల్ల దళితులు,పేదలకు విద్యను దూరం చేయడమేనని ఆరోపించారు. లాభర గ్రామం దళిత వాడలో ఇంటింటికీ కొళాయిలు ద్వారా త్రాగు నీరు అందించాలని, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని, శ్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పించాలని, సామాజిక భవనం ఏర్పాటు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వానికి కోరారు. పేదలు వైద్యం కోసం అత్యధికంగా ఖర్చు పెడుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ చిన్నారావు, ఎర్రగడ్డ రాజు, నిర్మల, యడ్ల కమలమ్మ, బాడాన సరస్వతి, సాయమ్మ, రామారావు, చిన్నారావు, డి.హెచ్.పి.ఎస్.నాయకులు మీసాల వెంకటరావు, కోళ్ళ చిన్నారావు, పొన్నాడ జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న చినరాజప్ప

విశాలాంధ్ర - అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని గురువారం ఉదయం పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు అందజేసినట్లు ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

మండల సమావేశంలో సమస్యల ప్రస్తావన

విశాలాంధ్ర - సోంపేట : మండల పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నిమ్మన దాసు అధ్యక్షతన గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అయా గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇప్పటి వరకు వర్షాలు లేక అధిక గ్రామాల్లో ఇప్పటికీ పొలం పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందే పరిస్థితిలో లేక రైతాంగం ఇక్కట్లు ఎదుర్కొంటుందని అన్నారు. తరచుగా ఇటీవల కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో ఇంకా అభివృద్ధికి నోచుకోని రోడ్లను ఇప్పటికైనా అభివృద్ధి చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. దీనిపై ఆయా శాఖల అధికారులు స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. మండలంలో ప్రధాన సమస్యలపై ఎంపీపీ డాక్టర్ దాసు సైతం అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, తహశీల్దార్ సత్యన్నారాయణ, మాజీ ఎంపీపీ మంగి గణపతి, పిఎసిఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలనలో చురుగ్గా పాల్గొనాలి

జిల్లా వైసీపీ అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్ర ఎన్నికల కమీషన్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలనలో వైసిపి శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్స్(బిఎల్‌ఏ)తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ బిఎల్‌ఏలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్టోరల్ రోల్‌లో అభ్యంతరాలు, మార్పులు ఉన్నట్లయితే సంబంధిత బిఎల్‌వో దృష్టికి తీసుకువెళ్ళాలని తెలిపారు. తుది ఎలక్టోరల్ రోల్‌ను రెండు నెలల్లో విడుదల చేసే అవకాశం వున్నందున బిఎల్‌ఏల పనితీరులో అలసత్వం పనికిరాదన్నారు. ఇప్పటికి నాలుగు మండలాల్లో సుమారు 50-60శాతం మధ్య పరిశీలన పూర్తి అయ్యిందని, కొన్ని చోట్లకు వైసిపి ఏజెంట్లు వెళ్ళటం లేదని అపవాదు వస్తోందని, సమిష్ఠిగా, కలిసికట్టుగా పనిచేయాలని మాజీ మంత్రి, కృష్ణదాస్ కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట, జలుమూరు ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, వైసిపి ప్రతినిధులు, శాస్త్రి, పంగ బావాజీనాయుడు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, చీపురు కృష్ణమూర్తి, సురంగి నర్సింగరావు, పొట్నూరు సాయిప్రసాద్, సవర శైలజ, కణితి కృష్ణారావు, రాజాపు అప్పన్న, ముద్దాడ బైరాగినాయుడు, కణుసు సీతారాం, వైశ్యరాజు కేశవరాజు, దండి జయప్రకాష్, దండి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి గ్రోయిన్ల పరిశీలన

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : నియోజకవర్గంలో సాగునీటి సమస్యలను వై.సి.పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి దృష్టికి నేరుగా తీసుకెళ్ళిన నేపథ్యంలో గురువారం ఇరిగేషన్ అధికారుల బృంధం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పలు ప్రాంతాల్లో పర్యటించింది. భాహుదనది పై 11 గ్రోయిన్లతో పాటు ఈదుపురం లిఫ్ట్ ఇరిగేషన్, లోద్దపుట్టిల ముఖ్యమంత్రికి వివరించగా ఆయన సమగ్ర పరిశీలన ప్రతిపాదనల కోసం జిల్లా కలెక్టర్‌కు సూచించారు. దాంతో ఇరిగేషన్ ఎస్.ఈ సుధాకర రావు, డెప్యూటీ ఈఈ జి.వి.రమణ, జె.ఈ పాణిగ్రాహిల బృంధం పరిశీలన రాగా జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ వారితో పాటు మండలంలో హరిపురం, రత్తకన్న, బెల్లుపడ, బిర్లంగి, శాసనం, కేసుపురం, డొంకురు, బుర్జపాడు, ఈదుపురం, లోద్దపుట్టి తదితర గ్రామాల లిఫ్ట్ ఇరిగేషన్లు, గ్రోయిన్ల పరిశీలనలో పాల్గొన్నారు. అక్కడి పరిస్థితులను ఇరిగేషన్ అధికారులకు వివరించి తగిన నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీపి బోర పుష్ప, కారంగి మోహన్ రావు, దక్కత నూకయ్య, బాకీ లక్ష్మినారాయణ, ముండల సంతోష్ కుమార్, నీటిపారుదల శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను విస్మరించిందని, సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా టీడీపీ అధినేత చేపడుతున్న యుద్ధభేరి యాత్ర గురువారం ఎల్ఎన్‌పేటకు చేరుకుంది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పాతపట్నం నియోజవర్గం అభి వృద్ధికి నోచుకోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పాతపట్నం నియోజవర్గం సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎల్ఎన్‌పేట టిడిపి శ్రేణులు, అభిమానులు చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో ఎంపీ రాంమ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, కుమారుడు సాగర్, ఎల్ఎన్‌పేట నాయుకులు ఒమ్మి ఆనందరావు, చింతాడ శ్రీనివాసరావు, కొమరాపు చిరంజీవులు,కొమరాపు తిరుపతిరావు, శివ్వాల కిశోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటేందుకే నా భూమి నా దేశం కార్యక్రమం

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : దేశభక్తిని చాటేందుకు నా భూమి నా దేశం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఎమ్మెల్సీ నర్తు రామారావు తెలిపారు. ఈ మేరకు గురువారం మండలంలోని లండారిపుట్టుగ గ్రామంలో నిర్వహించిన నా భూమి నా దేశం కార ్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాభూమి నా దేశం కార్యక్రమం ద్వారా మన దేశం అబివృద్ది దేశమని, దేశం కోసం పోరాడిన స్వాతంత్ర సమర యోధులను స్మరిస్తూ దేశం గర్వపడేలా మన మట్టిని తీసుకొని గ్రామం నుండి మండలం నుండి నియోజక వర్గం నుండి జిల్లా నుండి రాష్ట్రం నుండి డిల్లీ వరకు చేరేలా మన మట్టిని ఈ కార్యక్రమం ద్వారా చేరవేయడం జరుగుతుందని తెలిపారు.నా భూమి నా దేశం అని శిలాఫలకం ద్వారా మన దేశం కోసం పాటుపడిన త్యాగధనులను, పోలీసులను గుర్తు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 75 సంవత్సరాల భారీ వృక్షాలు, గ్రామ సచివాలయాల వద్ద పాఠశాలల వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, ఏపీవో భాస్కరరావు ఎన్ఆర్ఈజీఎస్ టిఏ శ్యామ్ సుందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ జన్మదిన వేడుకను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కవిటి చింతామణి, రామాలయం లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సామజికవర్గం నాయకులు, తెలుగుదేశం బిసి సాధికార సమితి రాష్ట్ర కో- కన్వీనర్ కొర్రాయి వాసుదేవరావు ఏర్పాటు చేసిన 40 కిలోల కేక్ ను ఎమ్మెల్యే అశోక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నాగావళి కాలువ పరిశీలించిన చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - సరుబుజ్జిలి/బూర్జ : ఆమదాలవలస నియోజకవర్గంలో పాలవలస వద్ద చంద్రబాబు నాయుడు కాన్వాయ్ ప్రవేశించి, నేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీగా చేరి ఆయన్ను పూలమాలలతో ముంచెత్తారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. సరుబుజ్జిలి మండలంలోని వెన్నెల వలస నవోదయ స్కూల్ దగ్గర్లో వంశధార నాగావళి అనుసంధానం కాలువను చంద్రబాబు బృందం పరిశీలించారు. కూన రవికుమార్ చంద్రబాబు నాయుడుకి మొదట గజమాలతో సత్క రించారు. అనంతరం అనుసంధాన కాలువకు సంబంధించిన పనులు ఆగిపోవడానికి గల కారణాలు వివరించారు. అనంతరం మండలం కేంద్రం మీదగా పాతపట్నం నియోజకవర్గం తరలివెళ్ళి పోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివ్వాల సూర్యనారాయణ, అన్నెపు రామకృష్ణ, పిరుకట్ల విశ్వ ప్రసాద్, నందివాడ గోవిందరావు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, స్థానిక నాయకులు నూక కోటేశ్వరరావు, ధవళ సింహాచలం, పల్లి సురేష్, యండ దొరబాబు, కిల్లి సిద్ధార్థ, యండ రామారావు, పేడాడ వెంకటరమణ, యలమల రమేష్, కుటికుప్పల కోటేశ్వరరావు, కొన్ను సూర్యనారాయణ, మీసాల రామారావు, చిన్నాల అప్పారావు తదితర నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - జలుమూరు : పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత జలుమూరు మండలంలో అన్ని గ్రామాల్లోనూ పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని ఎంపీడీవో అప్పారావు తెలిపారు. అచ్యుతాపురం ప్రధాన రహదారిలో పాఠశాల గోడ పక్కనే చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు బుధవారం తెలిపారు. సర్పంచ్ సహకారంతో రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించే గ్రామానికి దూరంగా ఉన్న డంపింగ్ యార్డ్ కు తరలించామన్నారు.

లంపి స్కిన్ టీకాలు పాడిరైతులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర- మందస : లంపి స్కిన్ వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తత కలిగి ఉండాలని, ఇది పశువుల మధ్య వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగి ఉండి రైతులకు ఆర్థికంగా నష్టం కలిగించే అతిముఖ్యమైన వైరల్ వ్యాధని, లంపి స్కీన్ వ్యాధి నిరోధక టీకాలు పాడి రైతులు వినియోగించు కోవాలని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం.కిశోర్ అన్నారు. గురువారం మండలం హరిపురం పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగు తున్న లంపి స్కీన్ టీకాలపై ఆరా తీశారు. పాడి రైతులందరు ఈ టీకాలు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు పలాస ప్రాంతీయ పశువైద్యశాల సహాయసంచాలకులు డాక్టర్ పి.చంద్రశేఖర్, మందస, హరిపురం వైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతి ఉన్నారు.

నులుపురుగుల నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర - కాశీబుగ్గ : నులు పురుగుల నివారణ దినోత్సవం సంద ర్భంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి సూదికొండ ఎంపియుపి పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు గురువారం నులుపురుగుల నివారణ మందులను కౌన్సిలర్ ప్రతినిధి శిష్టి గోపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పిల్లలకు సోకే సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లును సంప్రదించాలని సూచించారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు దున్న మధు, అంగన్వాడీ టీచరు సుమతి, ఎఎన్ఎం శ్రావణి, ఆశావర్కర్లు రాణి, పార్వతీలు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఇంటింటా ఓటరు సర్వే

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో ఓటర్ల జాబితా పరిశీలన, ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమం నిబంధనల మేరకు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఇంటింటి ఓటర్ సర్వే పై జిల్లా కలెక్టర్లు సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ డోర్ టు డోర్ సర్వే వివరాలను తెలియజేస్తూ జిల్లాలో 5,87,151 డోర్ నెంబర్లు కలవని వాటిలో 3,11,927 హౌస్ లను బూత్ లెవెల్ అధికారులు వ్యక్తిగతంగా పరిశీలన పూర్తయి నట్లు తెలిపారు. 53 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. ఒకే డోర్ నెంబర్ లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వివరములు నూరు సంవత్సరములు దాటిన వారి వివరములు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు రిటర్నింగ్ అధి కారులు మండల అధికారులు బూత్ లెవెల్ అధికా రులతో నిత్యము మాట్లాడుతూ కార్య క్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

లంచం తీసుకుంటూ దొరికిన వీఆర్వో

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

విశాలాంధ్ర - రణస్థలం : ఎసిబి దాడుల్లో అవినీతి చేప చిక్కింది. పాస్ బుక్ తన పేరున మార్చాడానికి రూ. 20 వేలు లంచం తీసుకుంటూ రణస్థలం మండలం కోటపాలేం వీఆర్వో వి.శ్రీనివాసరావు ని విజయనగరంలో రెడ్ హ్యాండెడ్‌గా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. ఎసిబి డిఎస్పీ బివిఎస్-ఎస్ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. రణస్థలం మండలం కోటపాలేం గ్రామానికి చెందిన గొర్లె సన్యాసప్పలనాయుడు మరణించారు. ఆయనకు ఇద్దరు భార్యలు మొదటి భార్య వరలక్ష్మి, రెండో భార్య శ్రీదేవి అయితే ఇటీవల జరుగుతున్న భూముల రీసర్వేలో సన్యాసప్పలనాయుడు కి చెందిన భూములకు సంబంధించిన పాస్ బుక్ లు రెండో భార్య శ్రీదేవి పేరుతో రావడంతో మొదటి భార్య వరలక్ష్మి శ్రీకాకుళం కలెక్టర్ కి, రణస్థలం తహశీల్దార్ కి ఫిర్యాదు చేసి అనంతరం విజయనగరం లో నివాసం ఉంటున్న కోటపాలేం వీఆర్వో శ్రీనివాసరావు ని కలిసి ఈ సమస్య కోసం విన్నవించారు. మి పేరున పాస్ బుక్ లు మార్చాలంటే రూ.30 వేలు లంచం కావాలని డిమాండ్ చేశారు. అయితే రూ.30 వేలు ఇవ్వలేనని రూ. 20 వేలు ఇవ్వగలనని వరలక్ష్మి ఒప్పందం కుదుర్చుకుని ఎసిబి ని ఆశ్రయించడంతో గురువారం విజయనగరం లో విఆర్వో శ్రీనివాసరావు స్వగృహంలో వరలక్ష్మి వద్ద రూ.20 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు. అనంతరం విఆర్వో శ్రీనువాసరావు ను రణస్థలం తహశీల్దార్ కార్యాలయంకి తీసుకుని వచ్చి స్టేట్ మెంట్స్ రికార్డు చేసి, కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. శుక్రవారం విశాఖపట్నం ఎసిబి కోర్టులో హాజరువర్చుతామని డిఎస్పీ బివిఎస్ఎస్ రమణమూర్తి తెలిపారు. ఈ దాడిలో ఎసిబి సిఐలు బాస్కరావు, హరి సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత...ఉచిత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

చైతన్య, విద్యాధరి కళాశాలల అధినేత జామి భీమశంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లా, నరసన్నపేట ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 11న శుక్రవారం, నిపుణ మరియు సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి, శిల్లా. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా జాబ్ మేళాను, శ్రీకాకుళం జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ విద్యావేత్త, చైతన్య సహకార జూనియర్ కాలేజీ, మరియు విద్యాధరి డిగ్రీ కళాశాలల అధినేత జామి భీమశంకర్ తెలిపారు. పది, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఎం.టెక్, ఫార్మసీ, చేసిన నిరుద్యోగులు చాలామంది ఉన్నారని కావున నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో పే.టిఎం, యాక్సిస్ బ్యాంకు, హెడ్డిఎఫ్సి, ఐడిబిఐ, అపోలో, హెట్రో, మెడ్ ప్లస్, జిఎంఆర్ రాక్స, డెక్కన్, హ్యుందాయ్ మోబి, జెఎస్ లాబ్స్, తదితర ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. అలాగే నిరుద్యోగ యువత కోసం ఆలోచించి నిరుద్యోగరహిత నిర్మూలన కోసం ఈ జాబ్ మేళాను చేపడుతున్న సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులను, ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

నిధుల మళ్లింపు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం : యువ మోర్చా అధ్యక్షుడు కేతినేని సురేంద్ర మోహన్

విశాలాంధ్ర - అరసవల్లి : గ్రామ పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వ అందించిన నిధుల దారి మళ్ళింపు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు కేతినేని సురేంద్ర మోహన్, బిజెపీ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద గురువారం స్థానిక సంస్థల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జ్యోతిరావు పూలే పార్కు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా పోలీసులకు, బిజెపీ నాయకులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు అరెస్టులకు పాల్పడినప్పటికీ బిజెపీ నాయకులు గట్టిగా ప్రతిఘటించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఎఓను కలసి స్థానిక సంస్థల నిధుల మళ్లింపుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాలుగా, 2019-20 సంవత్సరానికి రూ.2,118 కోట్లు, 2020-21 సంవత్సరానికి రూ. 1,837 కోట్లు, 2021-22 సంవత్సరానికి రూ.1,917 కోట్లు మరియు 2022-23 సంవత్సరానికి 2,010 కోట్ల రూపాయిలను అదనంగా రాజ్యాంగబద్ధంగా 14 మరియు 15 ఆర్థిక సంఘాలు ప్రతిపాదించిన నిధులను మన రాష్ట్రంలోని మొత్తం 13,369 పంచాయితీలకు విడుదల చేసిందన్నారు. పంచాయతీ ఎన్నికలప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు బహుమతులు ఇస్తామని ప్రకటించిందని తెలిపారు. దీనిలో భాగంగా 2013 నాటి జీ.వో.నెం. 1274ని సవరించి కొత్త జీ.వో. ఆర్టీ నెం. 34ని విడుదల చేశారు. పంచాయతీలలో జనాభా ప్రాతిపదికన రూ. 5 లక్షల నుండి రూ.20 లక్షల రూపాయల వరకు నగదు ప్రోత్సాహం అందిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రాష్ట్రంలో 2,199 పంచాయితీలు ఏకగ్రీవం అయినప్పటికీ నయాపైసా ప్రోత్సాహకం ఇప్పటి వరకు అందించలేదని వివరించారు. స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశలో నిధుల కేటాయింపు 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం ఉండాలని, గడచిన నాలుగు సంవత్సరాలలో దానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించలేదన్నారు. సరికదా కేంద్రం నుండి విడుదలైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి మళ్ళించడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపీ నాయకులు పైడి వేణుగోపాలం, అట్టాడ రవిబాబ్జి, చల్లా వెంకటేశ్వరరావు, శవ్వాన ఉమామహేశ్వరి, రామ్మోహన్‌రావు, సూర్యకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఆహార భద్రత కమిషన్ సభ్యులు బి.కాంతారావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఉత్తరాంధ్రలోని వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్వాడీల పిల్లలకు అందించే ఆహారంలోని లోపాలు, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాల అమలతీరుపై ప్రభుత్వం తనను నియమించిందని రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు బి.కాంతారావు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం టెక్కలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యారంగం అంటే అమితమైన ప్రేమ, విద్యతోనే కుటుంబ తలరాతలు మారతాయని నమ్మి విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. పేదరికంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కారాదని, బాల కార్మికులుగా మారకూడదని వారికోసం అమ్మఒడి అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతిని గుర్తుచేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు నాడు-నేడు పేరుతో పాఠశాలల రూపురేఖలు మార్చి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిద్దేందుకు కృషిచేస్తున్నారని, ప్రస్తుతం రెండవ దశ నాడు-నేడు కార్యక్రమం అమలవుతుందని, పాఠశాలలతో పాటు ఆసుపత్రులు కూడా సమూలమైన మార్పులను తీసుకువస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశ్యంతో జగనన్న గోరుముద్ద పేరుతో రోజుకో మెనూతో పౌష్టికాహారం అందిస్తుందని, వీటితో పాటు విటమిన్లు కూడా సమృద్ధిగా లభించేలా విటమిన్ బి12,ఎ కలిగిన ఫోర్టి ఫైడ్ రైస్ ను అందిస్తున్నారని తెలి పారు. దీన్ని ప్లాస్టిక్ రైస్ అని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇటువంటి వదంతులను నమ్మవద్దని హితవు పలికారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు రూ.10వేల నుండి లక్ష వరకు నగదు బహుమతిని అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఉన్నత విద్యకు వ్యయం ఎక్కువగా చేయాల్సి ఉంటుందని గ్రహించిన ప్రభుత్వం పూర్తి ఫీజు రీఎంబర్స్ మెంట్ చెల్లిస్తుందని తెలిపారు. అలాగే ధనిక వర్గాల పిల్లలు మాత్రమే చదువుకునే విదేశీ విద్యను పేదలకు కూడా అందేలా జగనన్న విదేశీ విద్యను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన స్పష్టం చేశారు. తదుపరి ఎం.డి.యు వాహనాన్ని , గొల్ల వీధి, ఆది ఆంధ్ర వీధులలో గల అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఆహార సమస్యలు ఏమైనా ఉంటే 9966242414 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అనండతరం టెక్కలి నిత్యావసర సరుకుల మండల గోదామును తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా సరఫరా అధికారి డి. వెంకట రమణ, తహసీల్దార్ ప్రవల్లిక, పౌర సరఫరాల సంస్థ సహాయ మేనేజర్ ఎ.దామోదర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ డి.శో భా రాణి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి, డీలర్ ఉపేంద్ర కుమార్, తూనికలు- కొలతల శాఖాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ రైల్వే కార్మిక సంఘం ఆందోళన

విశాలాంధ్ర - పలాస : రైల్వేశాఖలో పాత పింఛను విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ పలాస 'బ్రాంచ్ నాయకులు గురువారం ఆందోళన చేపట్టారు. రైల్వే కార్మికసంఘాల ఆధ్వర్యంలో ఛలోఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా పలాసలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మట్ట రామకృష్ణ బ్రాంచ్ అధ్యక్షుడు ఎం.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు ఇబ్బంది కలిగించే విధంగా రైల్వేలో కొత్త నిబంధనలు తీసుకురావడాన్ని తప్పుబట్టారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి కాలం పింఛను పూర్తిగా ఉండదని, కేవలం జీతభత్యాలపైనే ఆధారపడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసారు. పదవీ విరమణ తరువాత అనేక రాయితీలతో పాటు పింఛను అనేది ప్రతి ఉద్యోగి కలని, దీన్ని కాలరాసే విధంగా రైల్వేశాఖ నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. పాత పింఛను విధానం అమలు చేయాలని 2022, నవంబరు 28వ 10%జూఎ% తేదీ నుంచి ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, వివిధ దశల్లో పోరాటాలు చేసిన తరువాత ఛలోఢిల్లీకి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఆలిండియా రైల్వే ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి మద్దతుగా తాము బ్యాడ్జీలు పెట్టుకొని ఉద్యోగులను కలుసుకొని మద్దతు కోరామన్నారు. పాత పింఛను విధానం అమలు చేయలనే అనరైల పోరాటానికి తమ సంఘం నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేసారు. అనంతరం రైల్వే స్టేషన్ మేనేజర్ కు యూనియన్ పోరాటాల కరపత్రాలు అందిం చారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, బి.గాంధీ, ఎండీ.వీ.రమణ, దామోదర్, విజయకుమార్, కె.కృష్ణ పాల్గొన్నారు.

వర్సిటీలో పాఠశాల విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో గురువారం జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పోటీల్లో విజేతలైన 170 మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహవంతంగా పాల్గొన్నారు. వక్తృత్వము, వ్యాసరచన, క్విజ్ అంశాల్లో పోటీలు నిర్వహించగా డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు న్యాయ నిర్ణయాలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లోని విజేతలకు స్వాతంత్ర దినోత్సవం నాడు విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు చేతుల మీద బహుమతులు అందజేయనున్నారు.

కరెంటు కోతలతో ప్రజలు బేజారు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వరుసగా మూడో రోజు కరెంటు కోతలు అవుతున్న నేపద్యంలో ప్రజలు బేజారు అవుతున్నారని సంతబొమ్మాళి మండలం మాజీ ఉపాధ్యక్షుడు సూరాడ భీమారావు అన్నారు. సాయంత్రం 6 గంటలు నుంచి విద్యుత్ సరఫరా ఆగిపోతుందని రాత్రి 11 తర్వాత ఇస్తున్నారని, దీంతో దోమలుతో పోరు చేయాల్సి వస్తుందని అన్నారు. ఆయా సమయాల్లో విద్యార్థులు చదువుకోవడం అవటం లేదని, చిన్నపిల్లలుతో చాలా ఇబ్బందులు పడుతు న్నామని అన్నారు, ఇప్పటికైనా పాలకులు ఉన్నతాధికారులు స్పందించి ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా చేయాలని కోరుతు న్నామని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఉన్నారు.

ఘనంగా శ్రీ షిర్డీసాయి 15వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక కలివరపుపేట వీధి సమీపంలో వున్న శ్రీ షిర్డీసాయి ఆలయంలో గురువారం 15వ వార్షికోత్సవం ఘనంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా వేకువ జామునుండే స్వామివారికి పాలభిషేకం, ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు చేశారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, వైశ్యరాజు సత్యానందరాజు, తంగుడు షణ్ముఖ రావుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఆరోగ్యమే మహాభాగ్యం అని మండల విద్యా శాఖాధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి ఎంపీయూపీ మోడల్ పాఠశాల లో విద్యార్థులు చే నులిపురుగులు మందు త్రాగించారు. అలాగే పాఠశాల లో విద్యార్థులు ఆడుతున్న ఆటలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎంఇఓ అర్జునుడు, ప్రధా నోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాద్యాయులు లఖినాన వెంకట రమణ, సనపల నరసింహమూర్తి, స్టాఫ్ సెక్రటరీ కానూరు ఆనందరావు, సిరాశాన హరిప్రసాద్, ముద్దాడ సిమ్మన్న, భవాని రోజారమణి, మయూరి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు పలాస విద్యార్థిని

విశాలాంధ్ర - పలాస : విశాఖ జిల్లా ఆనందపురం మండలం శోంట్యాం పట్టణంలో బుధవారం జరిగిన సబ్ జూనియర్ మార్షల్ ఆర్ట్స్ జిల్లా స్థాయి పోటీలలో పలాసకు చెందిన బందాపు ఈషా ప్రకృతి ఎంపికైంది. స్టే మార్షల్ ఆర్ట్స్ అసిసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో విశాఖ జిల్లా తరుపున పోటీలో పాల్గొన్నారు. గుడిలోవ విజ్ఞాన విహార్ రెసిడెన్సియల్ విద్యాలయంలో 6వ తరగతి చదువుతుంది. ఈ సందర్భంగా ఈ నెల 13వ తేదీన శ్రీకాకుళం కోడిరామ్మూర్తి స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొనే అవకాశం సాధించింది. తండ్రి తిరుమల పలాసలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఈషా ఎంపిక పట్ల పలాస కాశీబుగ్గ ప్రెస్‌క్లబ్ సభ్యులు మహారణ, రాము, ఆశోక్, భాస్కర్, తులసి, హరి, రమణ, జగదీష్, నాని, వంకల రాజారావు, నారాయణ, ఈశ్వర పాత్రో, రూప్‌సుందర్‌లు అభినందనలు తెలిపారు.

పాలిసెట్ వెబ్ ఆప్షన్ల షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం తొలి విడత కౌన్సిలింగ్ లో భాగంగా వెబ్ ఆప్షన్ల నమోదు షెడ్యూల్ విడుదలైనట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సహాయ కేంద్రం కోఆర్డినేటర్ జి దామోదర్ రావు తెలిపారు. పాలిసెట్ రాసి సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి చేసుకున్న విద్యార్థులు 11 నుంచి 14వ తేదీ వరకు కళాశాలలో బ్రాంచ్ల ఎంపికకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 16వ తేదీన వెబ్ ఆప్షన్ లలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. సీట్ల కేటాయింపు వివరాలను ఈనెల 18వ తేదీన పాలిసెట్ కన్వీనర్ ప్రకటిస్తారన్నారు. ఏ కళాశాలలో సీటు పొందితే ఆ కళాశాలలో ఈనెల 19 నుంచి 23వ తేదీలోగా రిపోర్ట్ చేయాలన్నారు. ఈనెల 23వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు.

పిల్లల పాలిట శత్రువు నులిపురుగు : ఎంఈవో అప్పలరాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఎప్పుడూ చలాకీగా చురుగ్గా ఉండే పిల్లలు అకారణంగా తిండితినకుండా మారాం చేస్తూ చిరాగ్గా ఉంటే అలాంటి పిల్లల కడుపులో నులిపురుగు చేరి శత్రువుగా మారిందని అర్థం చేసుకోవాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎస్. అప్పలరాజు అన్నారు. జాతీయ నులిపురగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనం తరువాత అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నులిపురగు నివారణకోసం ప్రతీ సంవత్సరం ఫ్రిభవరి 10న, ఆగస్టు 10వ తేదీనా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందని వీటిని విద్యార్థులు తప్పని సరిగా వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డబ్బీరు గోవిందరావు, సామ సంజీవరావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగుల గుర్తింపు శిబిరం

విశాలాంధ్ర - పలాస : దివ్యాంగులు మరియు వయోవృద్దులు బహుళ ప్రయోజన గుర్తింపు శిబిరంను పలాస ఎంపిడివో కార్యాలయం ఎదురుగా శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడివో రమేష్ నాయుడు తెలిపారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల సచివాలయాల పరిధిలో ఉన్న దివ్యాంగులు, వయోవృద్దులు మెడికల్ బోర్డు జారీ చేసిన సదరం వైద్య ధృవీకరణ పత్రం (40శాతం అంతకన్నా ఎక్కువ) ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు లేదా ఓటర్ కార్డు లేదా ఆధార్‌కార్డు, అంగవైకల్యం కనిపించే విధంగా రెండు పాస్‌పోటోలు, ముఖ్యంగా యుడిఐడి కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. గత మూడేళ్లల్లో ఉపకరణములు తీసుకున్న వారు అర్హులు కారని, ఈ శిబిరం కేవలం సహాయ ఉపకరణముల గుర్తింపు కొరకు మాత్రమేనని స్పష్టం చేశారు. శిబిరంలో ఏ విధమైన వైద్యదృవీకరణ పత్రాలు, పింఛన్లు మంజూరు చేయబడవదని, కేవలం సహాయ వస్తువుల పరికరాల గుర్తింపు కోసం మాత్రమేనని గమనించాలని తెలిపారు.

సేవలే గుర్తింపు నిస్తాయి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : వృత్తిపరంగా మనం చేసిన సేవలే సంఘంలో మనకు మంచి గుర్తింపు నిస్తాయని స్థానిక మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అన్నారు. స్థానిక ఎంపీయుపీ పాఠశాలలో గడిచిన మూడేళ్ళుగా సేవలందించి పదోన్నతిపై మరో పాఠశాలకు వెళ్ళిన ఉపాధ్యాయుడు హనుమంతు శివప్రసాద్‌కు గురువారం విద్యార్ధుల తల్లిదండ్రులతో కలిసి సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివప్రసాద్ మాస్టర్ ఈ పాఠశాలకు వచ్చే సరికి 10 విద్యార్థులు మాత్రమే ఉండేవారని, ఈయన వచ్చిన తరువాత 50 మంది పైన విద్యార్థులు పాఠశాలకు వచ్చారని, ఆయనపై విద్యార్థి తల్లిదండ్రులకు అంత నమ్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, వైద్య కమిటి చైర్మన్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - నరసన్నపేట : నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, డా.ఎస్.శిరీష అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 75మంది విధ్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన సంధర్భంగా ఆమె అల్బెండజోల్ మాత్రలు వేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన, వాటి వలన కల్గే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాకివలస వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, బి.లలితకుమారి, జి.ఉషారాణి, ఆశా వర్కర్, వి.విమల కుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, యం.శాంతిహేమ్, అధ్యాపక సిబ్బంది, డా.జి.రవికుమార్, డా.పి.అన్నాజీరావు, డా.జి.పూజ భరద్వాజ్, ఎస్.పరమేశ్వర రావు, ఎం.హారిక, ఏ.పవిత్ర, ఏ.పల్లవి, పి.ఢిల్లేశ్వరరావు, ఆర్.రెయ్యమ్మ, డా.పి.త్రినాధరావు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలతో యూనివర్సిటీలో సినిమా

సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : నేడు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిబింబిస్తూ యూనివర్సిటీ సినిమాను రూపొందించినట్లు ప్రముఖ సినీ నటుడు దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి తెలిపారు. బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నీ గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వర్సిటీ అధికారులతో సిబ్బందితో మాట్లాడారు. విద్య, వైద్య రంగాలు కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్లడంతో సామాన్య ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తీవ్ర ఉత్రికి గురై ఉన్నత స్థితికి చేరుకోలేక పోతున్నారన్నారు. ఇలాంటి సమస్యలను సంఘటనలను ఇతివృత్తంగా తీసుకొని శనివారం తీసినట్లు చెప్పారు. స్నేహ చిత్ర బ్యానర్ పై యూనివర్సిటీ సినిమాను నిర్మించినట్లు చెప్పారు. అక్టోబర్ 4న శ్రీకాకుళంలో నిర్వహిస్తున్న యూనివర్సిటీ సినిమా ఫ్రీ రిలీజ్ కార్యక్రమానికి బిఆర్ఏయు విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకట రావు ను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వర్సిటీ విద్యార్థులతో స్వయంగా కలిసి ఎందుకు ఆయన ప్రయత్నించినప్పటికీ సెమిస్టర్ పరీక్షలు కారణంగా అవకాశం లేకుండా పోయింది. వర్సిటీ ఇన్చార్జి రిజిస్టర్ ప్రొఫెసర్ బిడ్డికి అడ్డయ్య తదితరులను సినీ నటుడు నారాయణమూర్తి కలిసి యూనివర్సిటీ సినిమాను ఆదరించాలని కోరారు వర్సిటీ అధ్యాపకులు సిబ్బంది నారాయణమూర్తితో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేస్తున్న సీఆర్పిఎఫ్ సభ్యులు

విశాలాంధ్ర - అరసవల్లి : జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బొందిలి పురం లోని అంగన్వాడి కేంద్రంలో గల పిల్లలకు ఐసిడిఎస్, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం శ్రీకాకుళం జిల్లా శాఖ సంయుక్తంగా ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో గురువారం నులిపురుగుల మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మొదలవలస వాసుదేవ కుమార్ లు మాట్లాడుతూ జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు నులిపురుగుల నివారణకు మాత్రలు వేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నులిపురుగుల మందులు వేయించేందుకు తల్లిదండ్రులు, ఎన్జీఓ సంస్థలు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త దేవి, అంగన్వాడి సిబ్బంది నాగమణి, క్రిష్ణవేణీ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది : వైసీపీ యువనాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

విశాలాంధ్ర - అరసవల్లి : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, క్రీడాకారులు క్రమశిక్షణతో రాణించి విజయాలు సాధించాలని వైసీపీ యువనాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. నగరంలోని ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో గురువారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్ - 11 ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ -2023 నేషనల్ సెలక్షన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా 15కు పైగా టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయ మన్నారు. చెస్‌లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసి వారి అభివద్ధికి ఆ విధంగా విశేష కృషి చౌదరి సత్యన్నారాయణ ట్రస్టీ చౌదరి సతీష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయనకు సహాయ సహకారాలు అందిస్తున్న బగాది కిషోర్, సనపల భీమారావులను కూడా అభినందించి వారి సేవలను కొనియాడారు. చాలా మందికి సేవ చేయాలనే తపన ఉంటుంది కానీ కొందరు మాత్రమే ఆ దిశగా సేవ చేయగలరని చెప్పారు. చౌదరి సత్యన్నారాయణ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు విస్తతం చేస్తున్నారని, వీరికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తన మద్దతు ఉంటుందని తెలిపారు. సీఎం జగన్‌మోహనరెడ్డి రాష్ట్రంలో నాలుగు వేల స్పోర్ట్స్ క్లబ్‌లను ఏర్పాటు చేశాడని వాటికి సుమారు ఎనిమిది వేల మంది క్రీడాకారులను ఎంపిక చేశారని తెలిపారు. కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, ప్రతీ ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు మాట్లాడుతూ చెస్ ఆడే చిన్నారుల్లో జ్ఞాపకశక్తి మెండుగా ఉంటుందని వారు విద్యలో కూడా రాణిస్తారని తెలిపారు. వైసీపీ యువ నాయకులు చౌదరి సతీష్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా అభివద్ధిలో ధర్మాన ప్రసాదరావు కీలకపాత్ర పోషించారన్నారు. ఆ తండ్రికి తగ్గ తనయుడిగా రామ్‌మనోహర్ నాయుడు ప్రజా సమస్యలు నిత్యం పోరాడు తుండడం గొప్ప విషయమన్నారు. ప్రపంచంలో 60 కోట్ల మంది చెస్ ఆడుతున్నారని అందులో మీరు కూడా ఒకరిగా ఉండడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సనపల అన్నాజీ రావు, ఆంధ్ర ప్రదేశ్ చెస్ అసోసియేషన్ సెక్రటరీ సనపల భీమారావు, చీఫ్ ఆర్బిటర్ జీవీ కుమార్, బగాది కిషోర్, అప్పు యాదవ్, రాష్ట్ర నలుమూలల నుంచి చెస్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

4 నుంచి జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం నూతన ధారావాహిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రముఖ ఛానల్ జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం పేరుతో ఆగస్ట్ 14 న నూతన ధారావాహిక ప్రసారం చేయనున్నట్లు ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు జీ తెలుగులో సీరియల్ వస్తుందన్నారు. ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ (రిచర్డ్ జోన్), అతని నలుగురు పిల్లల చుట్టూ 'నిండు నూరెళ్ల సావాసం'. కథ ఉంటుందన్నారు. అతని భార్య అరుంధతి (పల్లవి గౌడ) మరణం తరువాత మేజర్ అమర్ పిల్లలతో సహా కొడైకెనాల్ నుండి సికింద్రాబాదుకు చేరిన అమర్, స్నేహితురాలు మనోహరి (మహేశ్వరి) సాయంతో పిల్లల్ని చూసుకుంటాడని, కానీ అరుంధతి మాత్రం తన పిల్లల్ని చూసుకోవడానికి సరైన వ్యక్తి మనోహరి కాదని నమ్మి ఆత్మగా ఆ ఇంట్లోనే ఉంటూ పిల్లల్ని కనిపెట్టుకుంటుందన్నారు. అమర్ జీవితంలోకి ఊహించని విధంగా ఆర్ జే భాగమతి (నిసర్గ గౌడ) వస్తుందని, తన పిల్లలను చూసుకోవడానికి భాగమతే సరైన వ్యక్తి అని అరుధంతి ఎందుకు నమ్ముతుంది? భాగమతి పిల్లలకి ఎలా దగ్గరవుతుంది? భర్త పిల్లలకు కనిపించని అరుంధతి ఆత్మ భాగమతికి మాత్రమే ఎందుకు కనిపిస్తుందో అనేది కథలో తెలుస్తుందన్నారు. ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని నటి పల్లవి గౌడ చెప్పారు.

వంశధార రిజర్వాయర్‌ను పరిశీలించిన మాజీ సీఎం చంద్రబాబు నాయుడు



విశాలాంధ్ర - హిరమండలం : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు హిరమండలం న్యూ బ్యారేజ్ సెంటర్ వద్ద వంశధార జలాశయంను పరిశీలన చేశారు. చంద్రబాబు నాయుడుకు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు.. ఎల్ ఎన్ పేట మండలం బొర్రం పేట జంక్షన్ నుంచి భారీగా నాయకులు కార్యకర్తలు అభిమానులు చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలుకు తూ జై తెలుగుదేశం జై చంద్రబాబు అంటూ నినాదాలు చేసుకుంటూ హిర మండలం జలాశయం వరకు రోడ్ షో సాగింది. వంశధార జలాశయం మాప్ ను పరిశీలించారు. 19 టిఎంసిల నీటి సామర్థ్యం ను హై లెవెల్ కెనాల్ ద్వారా సాగు నీరు ఎన్ని వేల ఎకరాలకు వెళుతుంది. ప్రధాన కుడి ఎడమ ల ద్వారా సాగు నీరు ఎంత వెళుతుంది. తదితర విషయాలు వంశధార అధికారులు ద్వారా తెలుసు కున్నారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్, కలమట వెంకట రమణ మూర్తి, జెడ్పి టీసీ పొగిరి బుచ్చిబాబు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాతిని వానిపేటలో మలేరియా పరీక్షలు



విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆముదాలవలస పట్టణంలోని పాతినవానిపేట వార్డులో మలేరియా లక్షణాలు కనిపించడంతో వైద్యుల అప్రమత్తమయ్యారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సూర్యం ఆధ్వర్యంలో పాతిన వానిపేట ప్రాంతంలో క్లోరినేషన్ చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇటీవల వర్షాల కారణంగా దోమల ప్రభావం పట్టణమంతా ఉంది. పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం సక్రంగా లేకపోవడంతో దోమల విజృంభణ ఎక్కువైంది. దోమల ప్రభావం కారణంగా కొత్తకోట వారి వీధిలో ఒక విద్యార్థికి మలేరియా పాజిటివ్ బయటపడింది. ప్రాంతం అంతా వైద్య పరీక్షలు నిర్వహించి వైరస్ ఎంతవరకు వ్యాప్తి చెందిందని వైద్యులు నిర్ధారణ చేస్తున్నారు. కేవలం ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ముక్కు పుట్టలు ఎగిరే దుర్వాసన రావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా దోమలు నివారణకు మున్సిపల్ అధికారులు మురుగు కాలువల్లో క్లోరినేషన్ చేసేందుకు కనీస చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటువంటి పరిణామాల్లో ప్యాకింగ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. క్లోరినేషన్ పేరిట లక్షల ఖర్చు చేసే శానిటేషన్ అధికారులు పేరుకుపోయిన చెత్తను తరలించడంలో చర్యలు చేపట్టాల్సి ఉంది. డాక్టర్ ప్రియదర్శిని, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఆ ప్రాంతంలో పర్యవేక్షణ చేస్తున్నారు.

స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర - పలాస : స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని ఎంపిడివో రమేష్‌నాయుడు అన్నారు. గురువారం మండలంలో ఈదురాపల్లిలో మన భూమి మన దేశం కార్యక్రమంలో భాగంగా ఆజాదిక అమృత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా స్వతంత్ర సమరయోధులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని బ్రిటిష్ పాలన నుంచి విముక్తి చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన స్వతంత్ర సమరయోధుల వీర చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికులకు నివాళ్లు అర్పించడమే మన భూమి మన దేశం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడసింగి ధనుంజయరావు, పంచాయతీ విస్తరణ అధికారి మెట్ట వైకుంఠరావు, ఎన్ఆర్ఈజిఎస్ ఎపివో శంకరరావు, పంచాయతీ కార్యదర్శి పల్గుణరావులు పాల్గొన్నారు.

పోలీస్ అదుపులో వైసీపీ నేత 'చింతాడ'

విశాలాంధ్ర - ఆమదాలవలస : చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నిరసిస్తూ వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ జగనన్న ప్రజాసేవ కార్యాలయ ప్రతినిధి చింతాడ రవికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని శ్రీకాకుళం తరలించారు. ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు నాయుడు అంటూ పర్యటన అడ్డుకునేందుకు నల్ల బెలూన్లతో బయలుదేరిన చింతాడ బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఉత్తరాంధ్రను కనీసం తన హయాంలో ఏ ఒక్క పని కూడా చేయకుండా ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వస్తారంటూ నిలదీశారు. గో బ్యాక్ చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఆయన అదుపు లోకి తీసుకున్న సందర్భంగా మాట్లాడుతూ జిల్లాను సర్వనాశనం చేసిన చంద్రబాబు రాకను అడ్డుకునేందుకు ప్రజలు ఎగిసి పడుతున్న తరుణంలో అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మాణం ప్రారంభించారని, అలాగే ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి జిల్లాకు భావనపాడు ప్రాజెక్టులు అందించే మేలు చేస్తుంటే దాన్ని విమర్శించేందుకు వస్తున్న చంద్రబాబును నిలువరించాల్సిన పోలీసులు మమ్మల్ని నిలువరించటం తగదని అన్నారు. పోలీసులు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని తెలిపారు. చింతాడ రవికుమార్ మరి కొంత మందిని పోలీస్ వాహనములు శ్రీకాకుళం టూ టౌన్ తరలించినట్లు తెలిసింది.

కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పొందూరు : ఉపాధ్యాయ డిమాండ్ల సాధన కోసం ఈనెల 12వ తేదీ శనివారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జరుపతలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న, యుటిఎఫ్ పొందూరు మండల అధ్యక్షులు గురుగుబెల్లి గోపాల రావు, ఎపిటిఎఫ్ పొందూరు మండల అధ్యక్షులు మొగదాల రమణారావు, డిటిఎఫ్ పొందూరు మండల అధ్యక్షులు బలివాడ వెంకటేశ్వర్లు ఎపిటిఎఫ్ బాధ్యులు తూటి పాపారావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కింతలిలో డిజిటల్ బోర్డు శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడారు. జిఓ నెంబరు 117 ను రద్దు చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, బదిలీల అనంతరం జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని, సబ్ స్టిట్యూట్ లేక రిలీవ్ కాని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని, తదితర డిమాండ్లతో పాటు ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నిర్విరామంగా 12 గంటల పాటు జరుగనున్న ఫ్యాప్టో ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి

విశాలాంధ్ర - హిరమండలం : పిల్లలందరూ నులిపురుగులు నిర్మూలనకు ఆల్ బెండజోల్ మాత్రలు వేసుకోవాలని హిర మండలం పిహెచ్‌సి వైద్యా ధికారి సిహెచ్ సాయి గీత పిలుపునిచ్చారు. గురువారం మండలం లో వైద్య సిబ్బంది జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. హిరమండలం పిహెచ్‌సి పరిధిలో 1 నుండి 19 సంత్సరాలు పిల్లలు 7145 ఉండగా 6845 మంది పిల్లలకు గురు వారం నులిపురుగు మాత్రలు వేసినట్లు మిగిలిన పిల్లలకు ఆగస్టు 17వ తేది న హౌస్ మ్యాపింగ్ ద్వారా ఆశ, ఏఎన్ఎంలు ద్వారా వేయునున్నట్లు తెలిపారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖాధికారులు కిలారి రాంబాబు, టి షణ్ముఖ రావు, కేజీబీవీ ఎస్ ఓ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాదత్తతకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - సోంపేట : ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతిభ గల పేద విద్యార్థుల సహాయార్థం సోంపేటలోని వి ఫర్‌యు ఫౌండేషన్ ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార రాజేష్, పూనా శ్రీకాంత్‌లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఫీజులు, పుస్తకాలు మరియు ఇతర విద్యా పరికరాల నిమిత్తం ధరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు సోంపేటలోని కార్యాలయం నుంచి ధరఖాస్తులు పొందవచ్చు. పూర్తి చేసి ధరఖాస్తులను సంబంధిత పత్రములు జత చేసి ఆగస్టు 21వ తేదీలోగా కార్యాలయంలో అందించాలని వారు తెలిపారు. పూర్తి వివరాలకు 9949239877, 9491568483 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.